www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 14 ఫిబ్రవరి 2024 5 కాకినాడ

ప్రజ్ఞ వికాస పరీక్ష నిర్వహణ

ప్రజాశక్తి - రౌతులపూడి

10వ తరగతి విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస పరీక్షలను మండలంలోని పలు పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తిని వెలికి తీయడం కోసం ప్రజ్ఞ వికాస పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసే సమయంలో మానసిక ఆందోళనకు గురౌతున్నారని, అటువంటి భయాందోళనను తొలగించేందుకే ఈ పరీక్ష ఎంతగానో దోహదం చేస్తుందన్నారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ముద్రగడ పయనమెటు..?

- ఎపిలో సీనియర్ నేతల్లో పద్మనాభం ఒకరు
- దశాబ్దం తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి..?
- జనసేనలో చేరతారంటూ తొలుత ప్రచారం
- ఏ పార్టీలో చేరతారనేది సర్వత్రా ఆశక్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాపు ఉద్యమనేత ముద్రగడ రాజకీయం పయనం సందిగ్ధంలో పడింది. తాజాగా జనసేన వైపు అడుగులు వేయాలన్న ముద్రగడ ఆశలు నెరవేరే సంకేతాలు కనిపించడం లేదు. గోదావరి జిల్లాల్లోనే కాక ఎపిలోని సీనియర్ నేతల్లో ముద్రగడ పద్మనాభవం ఒకరు. చివరిగా 2014 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. 2019లో పోటీ చేయకపోయినా పదేళ్ల తర్వాత 2024లో మళ్లీ బరిలో దిగే ఆలోచనలో ఉండడంతో ప్రస్తుతం ఆయన చుట్టూ చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ముద్రగడ తనయుడు ప్రకటించారు. తాను బరిలో ఉంటానని స్పష్టం చేశారు.

కాపు ఉద్యమ నేతగా ముద్రగడకి రాష్ట్రమంతా గుర్తింపు ఉంది. అనుచరులు కూడా ఉన్నారు. కాపుల్లో బలం ఉందన్న అంచనాతోనే వివిధ పార్టీలు ఆయన మద్ధతు ఆశిస్తూ ఉంటారు. ఈసారి కూడా అదే పరంపరలో ముద్రగడ చేరిక తమకు బలాన్ని చేకూరుస్తుందనే ఉద్దేశంతో తొలుత వైసిపి మంతనాలు జరిపింది. కానీ అవి ఫలించినట్టు కనిపించడం లేదు. జనసేన నేతలు పలు ధపాలుగా చర్చించడంతోపాటు రాష్ట్ర నేత బొలిశెట్టి శ్రీనివాస్ లాంటి వారు ముద్రగడతో మాట్లాడారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌కు ఆయన నేరుగా లేఖ రాశారని ఆ విధంగా త్వరలోనే పవన్ వచ్చి ముద్రగడను కలుస్తారని వెల్లడించారు. జనవరి నెలాఖరులాగా పవన్‌తో సమావేశం కాబోతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దానికి అనుగుణంగా ముద్రగడ కూడా తన అనుచరులతో సమావేశం నిర్వహించి త్వరలోనే పవన్ కిర్లంపూడి రాబోతున్నారన్న విషయాన్ని తెలిపారు. దీంతో ఇరువురూ ఉమ్మడిగా ఒక అభిప్రాయానికి వస్తే అటు రాజకీయంగా కీలక పరిణామం అవుతుందని అంతా భావించారు. దానికి తగ్గట్టుగా జిల్లాలో జనసేన ముద్రగడ చేతులు కలిపే విషయాన్ని ఆహ్వానిస్తూ సోషల్ మీడియాలో హల్‌చల్ అయ్యింది. కానీ తీరా చూస్తే ఈ పరిణామాల్లో ఒక అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా ఇద్దరి మీటింగ్‌కు అవకాశం లేదనే ప్రచారం జోరుగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ ముద్రగడ వద్దకు రాలేకపోతున్నారని సమాచారాన్ని ఇప్పటికే ఆయన అనుచరులు చేరవేసినట్లు చెబుతున్నారు. కాపు ఉద్యమ నేతగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతగా పేరొందిన ముద్రగడతో భేటీకి పవన్ ఎందుకు డుమ్మా కొట్టారనే చర్చ సాగుతోంది. తొలుత కిర్లంపూడి రావడానికి అంగీకరించి, వస్తున్నానని సమాచారం కూడా ఇచ్చి బహిరంగంగా ప్రకటించిన తర్వాత పవన్ ఇలా తన నిర్ణయాన్ని మార్చుకోవడంపై పలు ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ తన రాజకీయ వారసుడి కోసం చేసిన ప్రయత్నాలకు తాత్కాలికంగా బ్రేక్ పడిందా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పిన గిరిబాబు ఏ పార్టీలో బరిలో ఉంటారన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే ప్రత్తిపాడు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ముద్రగడ గడచిన రెండు నెలలుగా పర్యటిస్తూ అనేకమంది నాయకులను కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పొత్తులో భాగంగా ముద్రగడ కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు బరిలో ఉండే అవకాశం ఉంటుందని ప్రచారం జరిగింది. లేదంటే గతంలో బరిలో దిగిన పిఠాపురం నియోజకవర్గం నుంచైనా పోటీ చేస్తారనే ప్రచారం ఉంది. తీరా చూస్తే ఇప్పుడు జనసేనతో ఇలాంటి పరిణామాలు ఉత్పన్నం కావడంతో ముద్రగడ రాజకీయ పయనానికి అవకాశాలు సన్నగిల్లుతున్నట్లే కనిపిస్తోంది.



మరోవైపు ఇటీవల బిజెపిలో చేరబోతున్నట్టు కూడా ఆయనపై ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో పద్మనాభం ఏ పార్టీలో చేరతారు? వచ్చే ఎన్నికల్లో బరిలో నిలుస్తారా? ఎక్కడ నుంచి పోటీ చేస్తారు.? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి..

కాకినాడలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని వివిధ కేంద్రాల్లో సమావేశాలు జరిగాయి. **కాకినాడ** స్థానిక ఇంద్రపాలెం సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దేశవ్యాప్త బంద్‌కు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్‌టియుసి ఏపి తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాల వల్ల రైతులు, కార్మికులు, కర్షకులు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి వచ్చిందన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు మలకా రమణ, నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, చంద్రమళ్ల పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, గడిగట్ల సత్తిబాబు, కరణం విశ్వనాథం, కాటంరాజు, టి.రాజా, దివిలి నాగు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక లారీ యూనియన్ కార్యాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి మాట్లాడారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు దుర్గాప్రసాద్, జాలా కామరాజు, సింహాచలం, ఎన్ శ్రీను, సికిలె అప్పారావు పాల్గొన్నారు. **కోటనందూరు** స్థానికంగా డ్రైవర్స్ యూనియన్ నాయకులతో జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు రొంగల ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.పద్మ, బత్తిన నాగేశ్వరరావు డ్రైవర్ యూనియన్ నాయకులు బాబురావు, రఫీవుల్లా, ప్రజా సంఘాల నాయకులు రమణమ్మ, మరియా రత్నం, దుర్గ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కోర్టు ఆవరణలో మార్చి 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు 7వ అదనపు జిల్లా జడ్జ్ జి.చంద్రమౌళీశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టులో పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి, రంగంపేట పోలీస్ అధికారులతో లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి చంద్రమౌళీశ్వరి మాట్లా డుతూ కేసుల కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో కేసులు పరిష్కరిం చుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందిం చాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి దీపా దైవకృప, జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్, బెంచ్ కోర్టు జడ్జి శేషాచార్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి చంద్రమౌళీశ్వరి

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని వాలంటీర్ల, సచివాలయ సిబ్బందిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు కోరారు. మంగళవారం స్థానికంగా వాలంటీర్లు. సచివాలయ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చే స్తుందన్నారు. కావున ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింతగా చేరువ చేయడంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వైసిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి జమీలు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కర్‌బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు

విద్యార్థినికి సైకిల్ వితరణ

ప్రజాశక్తి - అన్నవరం

చదువు, ఇతర ఆటపాటల్లో ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న మధ్యతరగతి కుటుం బానికి చెందిన విద్యార్థినికి అన్నవరం సత్యదేవా లైన్స్ క్లబ్ సైకిల్ ను బహుకరించారు. దేవస్థానం హైస్కూల్‌లో చదువుతున్న పెండ్యాల దార హాశినికి మంగళవారం క్లబ్ ప్రతినిధులు డొం కాడ గిరిఉమాదేవి దంపతులు ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు చేతులమీదుగా సైకిల్ అందిం చారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఎ.బుచ్చిబాబు పి.వీరేశం పాల్గొన్నారు.

సైకిల్‌ను బహుకరిస్తున్నలైన్స్ క్లబ్ ప్రతినిధులు

వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లడమే నేరమా..?

ప్రజాశక్తి - కాకినాడ

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఇంటికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లడమే నేరమా? అని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ ప్రశ్నించారు. 2019లో అప్పటి వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు ఇంటికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన భవన నిర్మాణ కార్మికులపై పెట్టిన కేసుపై పలువురు కార్మికులు మంగళవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరేందుకు మంత్రి ఇంటికి వెళ్లిన కార్మికులపై కేసులు పెట్టి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిప్పుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించమని అడగడట మూ నేరం అనే రీతిలో ప్రస్తుతం రాష్ట్రంలో పాలన సాగుతుందని విమర్శంచారు. ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ కార్మికుల సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. ఇసుక పంపిణీ నిలుపుదల చేయడంతో నెలల తరబడి ఉపాధి లేకపోవడంతో రాష్ట్ర వ్యాపితంగా 20 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు జగన్ ప్రభుత్వం కారణమైందని తెలిపారు. కరోనా సమయంలో ఉపాధి నిలిచిపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు ఆర్థిక సహకారం చేస్తానని 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మూడేళ్లలో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం ఆదేశాల మేరకు 1214 మెమో ద్వారా 2021 వరకు అమలులో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలిపివేసి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. నిర్మాణ కూలీలు, తాపీ మేస్త్రులు, కార్పెంటర్లు, పెయింటర్స్ దాచుకున్న రూ.800 కోట్ల సంక్షేమ నిధులను సైతం జగన్ ప్రభుత్వం అడ్డదారిలో కాజేసిందన్నారు. ఒకపక్క ఉపాధి లేక మరోపక్క నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడం, మరొకవైపు సంక్షేమాన్ని నిలిపివేయడం, దాచుకున్న సొమ్ములను సైతం దోచుకున్న జగన్ దుర్మార్గ పాలనకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. కోర్టుకు హాజరైన వారిలో గడిగట్ల సత్తిబాబు, కరణం విశ్వనాథం, మాగాపు నాగు, మేడిశెట్టి వెంకటరమణ, వెన్న ఉమామహేశ్వరరావు, ముమ్మన శ్రీను, కొత్త అంజిబాబు, తుంగల లక్షణరావు, కంచుమర్తి కాటంరాజు ఉన్నారు.

కోర్టుకు హాజరైన భవన నిర్మాణ కార్మికులు

ఆదిత్యకు యూనివర్శిటీ హోదాపై హర్షం

సతీష్‌రెడ్డిని అభినందిస్తున్న మాజీ సర్పంచ్ చినబాబు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీగా గుర్తింపు రావడం అభినందనీయమని సూరంపాలెం మాజీ సర్పంచ్ కుంచే చినబాబు అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డిని మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పంచాయతీ పరిధిలో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ రావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామానికి చెందిన యువతకు యూనివర్సిటీలో అవకాశాలు కల్పించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తప్పకుండా ముందు ప్రాధాన్యత ఇస్తామని సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామిన మణి బాస్కర్, వార్డు మెంబర్ నల్లల శివసత్యగంగాధర్, కొట్టు శివరామకృష్ణ, అల్లం మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అధికారుల సన్నద్ధం

ప్రజాశక్తి - కాకినాడ

రాబోయే సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి ఎన్నికల ఆర్ఒలు, ఇఆర్ఒలు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు క్షుణ్ణంగా చదవి అవగాహన చేసుకుని, విశ్వాసం పెంపొందించుకుని అందరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను సజావుగా నిర్వర్తించాలన్నారు. ఇందు కోసం కావలసిన పరికరాలు సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారికి వివిధ అంశాల్లో సహకారం అందించడానికి 19 మంది సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని ఆమె తెలిపారు. తాజాగా ఎన్నికల సంఘం అనేక సూచనలు జారీ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ డి.తిప్పే నాయక్, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే.వెంకట్రావు, సిపిఒ పి.త్రినాథ్, డిఆర్‌డిఒ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, పలువురు ఎఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

జెఇఇ మెయిన్స్‌లో ఏలేశ్వరం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన జెఇఇ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఏలేశ్వరం విద్యార్థి విశేష ప్రతిభ కనబరిచాడు. ఏలేశ్వరంకు చెందిన ప్రగళ్ళపాటీ కామేష్, అనురాధల కుమారుడు ప్రగళ్లపాటి సాయి మోహిత్ ఆల్ ఇండియా స్థాయిలో 99.99 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశాడు. ముంబై ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ చదవడమే తమ కుమారుడి లక్ష్యమని కామేష్ తెలిపారు. మోహిత్ చిన్నతనం నుంచి విద్యలో ముందుండేవాడిని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీపడే జెఇఇలో ప్రతిభ కనపరచడం హర్షనీయమని స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు అభినందించారు.

జెఇఇ మెయిన్స్‌లో ఆదిత్య చారిత్రాత్మక విజయం

ప్రజాశక్తి - కాకినాడ

జెఇఇ మెయిన్స్-2024 ఫలితాల్లో ఆదిత్య విద్యాసంస్థ జాతీయస్థాయి ఫలితాల్లో సుస్థిర స్థానాన్ని కొనసాగిస్తోందని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మెన్ ఎన్. శేషారెడ్డి తెలిపారు. స్థానికంగా మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయం తమ పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్‌కి నిలువుటద్దం వంటిదన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరి ఎన్.కృష్ణదీపక్ రెడ్డి మాట్లాడుతూ బి.రఘు రామసహన్, జి.జగదీష్ వెంకట సీతారామ్ 99.95 మార్కులు, ఎహెచ్.సత్య నిహంత్, ఎ.చరణ్‌ఉమేష్ 99.94 మార్కులు, మరో 62 మంది విద్యార్థులు 99.00 పర్సంటైల్ పైన సాధించి అత్యుత్తమ ప్రతిభను కనపర్చారని తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరెక్టర్ ఎన్.లక్ష్మీరాజ్యం, డైరెక్టర్లు ఎన్.శృతి, ఎన్. సుగుణ, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరెక్టర్ ఎస్‌వి.రాఘవరెడ్డి, ఎస్‌పి. గంగిరెడ్డి, ప్రిన్సిపల్స్ జె. మెయిన, పి. సత్యనారాయణ రెడ్డి, ఐబిటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ ఎమ్.ఫణీంద్ర అభినందించారు.

12వ రోజుకు శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్(సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి 12వ రోజుకు చేరింది. ఆసుపత్రిలోని మాతా శిశు విభాగం నుంచి ఎపి విభాగం వరకూ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 24 సంవత్స రాలుగా ఎన్నడూ లేనివిధంగా యజమానులు చెల్లించవలసిన పిఎఫ్, ఇఎస్ఐ సొమ్ము లను తమ జీతాలు నుంచి కొత పెట్టడం దారుణ మన్నారు. ప్రస్తుత జీతాలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్య క్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయ కులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, చంద్రకళ, కుమారి, అరుణ, కృష్ణవేణి, పాల్గొన్నారు.

జిజిహెచ్ ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులు

కార్టూ'నిజం'



పట్టాలతో రోడ్డెక్కిన లబ్ధిదారులు

ప్రజాశక్తి - సామర్లకోట

తమ పట్టాలకు స్థలాలను చూపించిన తరువాతే రిజిస్ట్రేషన్లు చేయాలంటూ లబ్ధిదారులు రోడ్డెక్కి రాస్తా రోకోకు దిగారు. మండలంలోని వికె.రాయపురం హౌసింగ్ లబ్ధిదారులు మంగళవారం కాకినాడ ప్రధాన రహదారిపై ప్రభుత్వం ఇచ్చిన పట్టాలతో రాస్తోరోకో చేపట్టారు. నివాసానికి యోగ్యంగా లేనిచోట అందించిన పట్టాలను రద్దుపరచి యోగ్యమైన ప్రదేశంలో తమకు పట్టాలు ఇచ్చి స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆ తరువాతే రిజిస్ట్రేషన్‌లు చేయాలని కోరారు. తక్షణమే ఆర్‌డిఒ, తహశీల్దార్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు గ్రామ నాయకులు కుర్రా రాజు, గొల్లపల్లి సర్వేశ్వర రావు, రజిని మద్దతు ప్రకటించారు. సుమారు మూడు గంటలపైగా ఆందోళన కొనసాగించారు. సంఘటనా స్థలానికి సామర్లకోట మహిళా ఎస్ఐ మౌనిక, డిప్యూటీ తహశీల్దార్ ఆర్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి వై.శ్రీహరి, విఆర్‌ఒ ఆదినారాయణ తదితరులు చేరుకుని లబ్ధిదారులకు నచ్చ చెప్పి లే అవుట్ ప్రాంతానికి లబ్ధిదారులను తీసుకెళ్లారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ భూములకు నగదును చెల్లించి కొనుగోలు చేసిందని,లేఔట్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి నివాసయోగ్యంగా మారుస్తామని హామీ ఇచ్చారు. అయితే కొందరు లబ్ధిదారులు సానుకూలంగానూ, మరికొందరు లబ్ధిదారులు వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

స్తంభించిన ట్రాఫిక్

కాకినాడ ప్రధాన రోడ్డుపై లబ్ధిదారులు రాస్తారోకోకు దిగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాహనాల రాకపోకలకు జరిపేందుకు వీలు లేక పోవడంతో ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు.

ఆందోళనకారులతో చర్చిస్తున్న పోలీసు అధికారి

నేత్రదానం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండల ప్రజాశక్తి విలేకరి గుత్తుల మల్లేశ్వరరావు తండ్రి గుత్తుల వెంకటేశ్వర రావు (80) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. అయితే సామాజిక బాధ్యతతో ఆయన నేత్రాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేసి ఆయన కుటుంబం స్ఫూర్తి దాయకంగా నిలిచింది. వెంకటేశ్వరరావుకు గుత్తుల సత్యనారాయణ, గుత్తుల మల్లేశ్వరరావు కుమారులు.సామాజిక కార్యకర్త లయన్ ధూళిపూడి వెంకటరమణ ద్వారా వెంకటేశ్వరరావు కార్నియాలను ఐ బ్యాంకుకు అందించారు. కుటుంబ పెద్ద మృతి చెందిన విషాద సమయంలో కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం స్ఫూర్తి దాయకమని పలువురు కొనియాడారు. వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులను ఎంపిపి రాయుడు సునీత, ప్రజా సంఘాల నాయకుడు టేకుమూడి ఈశ్వరరావు, ఇతర రాజకీయ నాయకులు టేకుమూడి లక్ష్మణ రావు, అత్తిలి బాబూరావు, వల్ల రాజుబాబు పరామర్శించారు.

మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో గత కొన్ని రోజులుగా భూత, ప్రేత, పిశాచాలంటూ మూఢనమ్మకాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ బుద్దా శ్రీనివాస్ మాయలు, మహిమలు పేరుతో కొంతమంది మూఢ నమ్మకాలను ప్రేరేపిస్తూ ప్రజలను ఎలా మోసగిస్తారో మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. జెవివి జిల్లా అధ్యక్షులు కెఎంఎం ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితమే వీరేశలింగం దెయ్యాలు లేవని నిరూపించారన్నారు. సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ ద్వారా వదం తులను విస్తృతంగా ప్రచారం చేయడం తగద న్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ జెవివి నాయకులు ఉమామంగతాయారు, వర్మ, సూర్యనారాయణ, డివివి సత్యనారాయణ, ఎన్‌వి.పద్మావతి, ఈశ్వరరావు, భాష, చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ అరుణ్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సిఐ రవికుమార్

భర్త చేతిలో భార్య హత్య

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న భర్త చేతిలో భార్య హత్యకు గురైన సంఘటన మంగళవారం మండల పరిధిలోని కుండలేశ్వరం పంచాయతీ తానేలంపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ముమ్మిడివరం మండలం సోమిదేవరపాలెం గ్రామానికి చెందిన పెయ్యల ఈశ్వరరావు, వెంకట లక్ష్మి దంపతుల కుమార్తె దుర్గ, కాట్రేనికోన మండలం కుండలేశ్వరం పంచాయతీ తానేలంపేట గ్రామానికి చెందిన జొన్నాడ దుర్గాప్రసాద్ ప్రేమించుకుని పెద్దల సమక్షంలో 2022 డిసెంబర్ 10న వివాహం జరిగింది. ఆ సమయంలో ఏ విధమైన కట్న కానుకలు ఇవ్వలేదు. పెళ్లయినప్పటి నుంచి కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవని, దానిలో భాగంగానే సోమవారం సాయంత్రం భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలోనే భార్యపై దుర్గాప్రసాద్ కొట్టడంతో ఆమె ఇంటిలోనే మృతి చెందింది. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్లో తెలియజేశారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలు జొన్నాడ దుర్గ సోదరుడు పెయ్యల శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

17న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 17న వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు గోపి కాశీవిశ్వనాథ్ తెలిపారు. 'ప్రపంచ శాంతిలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలకు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్, గవర్నమెంట్, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. రోటరీ క్లబ్ కాకినాడ కార్యదర్శి అరిగెల బాబి మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతిని ప్రదానం చేయటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ఎవిఎల్ రాజు, రోటరీ క్లబ్ సభ్యులు పి.వి. సుబ్బారావు, ఈశ్వర్రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఎన్నికల నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో లోక్‌సభ, శాసనసభ- 2024 ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాలో వివిధ శాఖల సీనియర్ అధికారులను ఎన్నికల నోడల్ అధికారులుగా జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మ్యాన్ పవర్ నిర్వహణ నోడల్ అధికారులుగా జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్, డిఎల్ఎస్‌వో, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్‌కు నోడల్ అధికారిగా కాకినాడ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, మెటీరియల్ నిర్వహణకు నోడల్ అధికారిగా డ్వామా పీడీ, ట్రాన్స్‌పోర్టు నిర్వాహణకు నోడల్ అధికారిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, కంప్యూటరైజేషన్, సైబర్ అండ్ ఐటి సెక్యూరిటీ నిర్వాహణ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి, పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, స్వీప్ కార్యకలాపాల నిర్వాహణకు నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి, లా అండ్ ఆర్డర్, విఎం అండ్ సెక్యూరిటీ ప్లాన్ నిర్వాహణకు నోడల్ అధికారిగా జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్, ఇవిఎం మేనేజ్‌మెంట్ నిర్వాహణకు నోడల్ అధికారులుగా డిఆర్‌డిఎ పీడీ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, ఎంసిసి, వెబ్ కాస్టింగ్ నిర్వాహణకు నోడల్ అధికారిగా డిపిఒను నియమించారు. అలాగే ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్ నిర్వాహణకు నోడల్ అధికారులుగా జిల్లా ఆడిట్ అధికారి, పే అండ్ అకౌంట్స్ అధికారులు, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల నిర్వాహణ నోడల్ అధికారిగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, మీడియా నిర్వాహణకు నోడల్ అధికారిగా డిప్యూటీ డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కమ్యూనికేషన్ ప్లాన్ నిర్వాహణకు నోడల్ అధికారులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ గృహనిర్మాణ శాఖ అధికారిని, ఎలక్ట్రోల్ రోల్ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారిని, ఫిర్యాదులు, రిడ్రెసల్, ఓటర్ హెల్ప్ లైన్ నిర్వాహణకు నోడల్ అధికారిగా జిల్లా పౌరసరఫరాల అధికారిని నియమించారు. అబ్జర్వర్, ప్రోటోకాల్ నోడల్ అధికారిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ గృహనిర్మాణ శాఖ అధికారిని, ఎన్నికలకు సంబంధించిన బిల్స్ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి నియమితులయ్యారు. నామినేషన్, రిపోర్ట్స్ నిర్వాహణకు నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారిని, ప్రిపరేషన్ ఆఫ్ స్కెచెస్ నిర్వాహణకు నోడల్ అధికారిగా జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారిని నోడల్ అధికారిగా జిల్లా ఎన్నికల అధికారిణి కృతికాశుక్లా నియమించారు.

ఇడితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొల్లపల్లి

ఒఎన్‌జిసి ఇడితో ఎంఎల్ఎ భేటీ

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు ఒఎన్‌జిసి నుంచి రావాల్సిన నష్టపరిహారం వ్యవహారంపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆ సంస్థ ఇడితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మత్స్యకారులకు సంబంధించి వేట నష్టపరిహారంపై చర్చించినట్లు తెలిపారు. పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మొత్తం 5,462 మందికిగాను ఎలాంటి అనుమతులు రాలేదని రత్నేష్ కుమార్ తెలిపారన్నారు. అయితే లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి లోపాలు లేవని, ప్రభుత్వానికి పూర్తి నివేదిక పంపినట్లు తెలిపారు. మత్స్యశాఖ సెక్రటరీతో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. మత్స్యకారులకు నష్ట పరిహారం బ్యాంక్ ఖాతాలో జమ చేయబడు తుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునికి సన్మానం

వీరభద్రరావు దంపతులను సత్కరిస్తున్న సంఘీయులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమితులైన ఒలేటి వీరభద్రరావును తిరుమలలోని అతని స్వగృహంలో వేద గాయత్రి బ్రహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు అవసరాల కిషోర్ మాట్లాడుతూ రైతు సమస్యలు తెలిసినవాడు, సౌమ్యుడు, స్నేహశీలి అయిన చంటిబాబును పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.శేఖర్, ఎన్.చిట్టిబాబు, నరసింహారావు, రమణారావు, రవి పాల్గొన్నారు.

రికార్డు సాధించిన సాయిని అభినందిస్తున్న మంత్రి

యువకునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణానికి చెందిన తిరుమలనేడి సాయి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడంతో సాయి తల్లిదండ్రులు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం మంత్రి దాడిశెట్టి రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. 37 మిల్లీమీటర్ల పొడవు, 41 మిల్లీమీటర్ల వెడల్పు ,43 మిల్లీమీటర్ల ఎత్తు 33 గ్రాముల బరువుతో అతి చిన్న వాషింగ్ మిషన్ తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో స్థానాన్ని సాధించాడని వివరించారు. మరిన్ని రికార్డులు సాధించాలని కోరుతూ సాయికి మంత్రి రాజా ఆర్థిక సాయాన్ని అందచేశారు.

కంచాలను పంపిణీ చేస్తున్న రాజేష్‌కుమార్

విద్యార్థులకు స్టీల్ కంచాల పంపిణీ

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కంచాలను పంపిణీ చేశారు. మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద మున్సిపల్ యూపి పాఠశాల, దర్గాపేటలోని సాగర్ ప్రైమరీ పాఠశాల, కొత్తపేటలోని ప్రైబరీ పాఠశాల విద్యార్థులకు రూ.25 వేలు విలువచేసే 260 స్టీల్ కంచాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్తు భవన నిర్మాణాన్ని నాబార్డు నిధులు రూ.4.4 కోట్లతో నిర్మించారు. ఆ భవనాన్ని మంగళవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. మండలంలో నిరుపేదలు ఎక్కువగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. ఇకపై ఒక్క కేసు కూడా కాకినాడ వెళ్లకుండా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్ధనరావు, పార్టీ నాయకులు కాదా గోవింద్‌కుమార్, రాయుడు గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు చిట్టూరి లలిత పద్మ, నంది కోళ్ల శ్రీదేవి, రచ్చ ముత్యాలు, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

ప్రజాశక్తి - కరప

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను అందించినట్లు ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. స్థానిక ఎంపిపి కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎంఎల్ఎ వివరించారు. మండలంలో తాగునీటి వసతులు కల్పించి ప్రజల దాహార్తి తీర్చమన్నారు. వివిధ శాఖల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వై.సుబ్బారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

పలు మండలాల్లో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. **సామర్లకోట** మండలంలోని వేట్లపాలెంలో జరిగిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీలో నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రూ.12.30 కోట్ల విలువ చేసే మెగా చెక్కును మహిళా సంఘాల ప్రతినిధులకు దొరబాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని నాయకుడు జగన్‌ను రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, నాయకులు వల్లూరి పెద్ద, ఎలిశెట్టి నరేష్, తలారి దొరబాబు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని జి.రాగంపేట గ్రామంలో ఎపిఎం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దవులూరి దొరబాబు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో జగన్‌ను మరోసారి సిఎంగా ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఎఎంసి వైస్ చైర్మన్ బండారు వీరబాబు పాల్గొన్నారు. **కిర్లంపూడి** స్థానికంగా జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నరసింహం, యువ నాయకుడు తోట శ్రీరాంజీ పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు చెక్కును పంపిణీ చేశారు. మండలంలో 1764 స్వయం సహాయక సంఘాలకు విడుదలైన రూ.15 కోట్ల 30 లక్షల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఇనకోట శ్రీనివాస్, వైస్ ఎంపిపి బొడ్డేటి గణపతి, దాడి చిన బుజ్జి, పాముల చంటి, కర్రీ వెంకటరమణ మూర్తి, వేగి రామకష్ణ, రాపెటి ప్రసాద్ అధిక సంఖ్యలో వైస్సార్సీపీ నాయకులు, వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కిర్లంపూడిలో చెక్కును అందిస్తున్న తోట నరసింహం

పెద్దాపురంలో చెక్కును అందిస్తున్న దవులూరి దొరబాబు

జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన కెఎస్ఎన్

ప్రజాశక్తి - సామర్లకోట

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో సామర్లకోట కెఎస్ఎన్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధాకృష్ణ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం మంగళవారం కళాశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాయగా, దానిలో తమ కళాశాలకు చెందిన సానిపిని వర్షిణిసాయి విశిష్ట 96.86, సబ్బరపు దివ్య 94.82, నూనె సిద్ధార్ధ 93.7, గవరసాని తనుశ్రీ 90.67, కర్రి సాయి పూజిత, 90.37 డేరా జీవన్‌కుమార్ రెడ్డి 88.3, ధర్మాన హరిణి 88.1, కామిశెట్టి ప్రజ్ఞ 88.1సాధించి అత్యుత్తమ ఫలితాలను కనబరిచారన్నారు. పరీక్షకు హాజరయిన విద్యార్థులందరిలో 75 శాతం పైగా విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని ఎఒ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ శ్రీను, కరెస్పాండెంట్ కుమారి, అధ్యాపకులు పి.వి.సత్యనారాయణ, సత్యానందం అభినందించారు.

విజయకేతనాన్ని చూపుతున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు

రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో తలెత్తిన సమస్యతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం ఇసుకపల్లి, ఉప్పరగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు నాగులపల్లి ఉప్పరగూడెం ఆనుకుని ఉన్న స్థలాలను అప్పగించేందుకు అధికారులు ప్రయత్నించారు. దీంతో తమకు కాకుండా వేరే గ్రామాలకు చెందిన వారికి ఇక్కడ ఎలా ఇస్తారంటూ ఆ గ్రామ లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకుంది. ఈ నేపథ్యంలోనే పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది. తమ గ్రామాన్ని ఆనుకుని సేకరించిన భూమిలో తమకు స్థలాలు ఇచ్చి మిగిలిన స్థలాల్లో ఎవరికిచ్చిన మాకు ఇబ్బంది లేదని నాగులపల్లి ఉప్పరగూడెం గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. అలాకాకుండా నాగులపల్లి ఉప్పరగూడెం వారికి పొన్నాడలో ఇచ్చి నాగులపల్లి ఉప్పరగూడెంలో ఉన్న భూమిలో ఇసుకపల్లి ఉప్పరగూడెం వారికి ఇస్తే ఇరు గ్రామాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉందని, కావున అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఇరు గ్రామాలకు సమ్మతమైన రీతిలో సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇరు గ్రామాల ప్రజల మధ్య ఘర్షణ

చంద్రబాబు పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి - కోటనందూరు

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు పాలనలోనే సాధ్యమని తుని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ యనమల దివ్య అన్నారు. మంగళవారం తుని రూరల్ ప్రాంతాలమైన ఎస్.అన్నవరం, చేపూరి గ్రామాల్లో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను వింటూ, వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ భూ రక్షణ పథకం ద్వారా ప్రజలకు నష్టం కలుగుతుందని, మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారిస్తున్నారని అన్నాఉ. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శంచారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ సోడిశెట్టి గణేష్, టిడిపి నాయకులు యనమల కృష్ణుడు, యనమల శివరామకృష్ణ, పోలనాటి శేషగిరి, మోత్కూరు వెంకటేష్, అప్పన రమేష్, ఇనుగంటి సత్యనారాయణ, దెబ్బ శ్రీను, సుర్ల లోవరాజు, చింతమనేడి అబ్బాయి పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాన్ని ఇస్తున్న యనమల దివ్య

తపాలా శాఖ సేవలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

తపాలా శాఖ అందిస్తున్న సేవలపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గోరింట గ్రామంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అవగాహన ర్యాలీ ద్వారా వివరించారు. ఇంటింటికీ తిరిగి ఆర్‌డి, ఎస్‌బి, ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ, పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేల్ ఓవర్ సిఎల్ త్రిమూర్తులు, బిపిఎం రామలక్ష్మి, రవి, ఈశ్వరరావు, రాజేష్, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో మంగళవారం విద్యార్థులు మరియు సిబ్బంది కోసం అపోలో షైన్ ఫౌండేషన్‌తో కలిసి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కంటి వైద్య నిపుణులు, దంతవైద్యులు విద్యార్థులను, సిబ్బందిని పరీక్షించి తగు సూచనలు సూచించారు. గుండె పరీక్ష, సాధారణ ఆరోగ్య పరీక్షల ఆరోగ్య శిబిరం ఈ నెల 14న జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీస్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో షైన్ ఫౌండేషన్ వైద్యులు, నర్సులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పరిణయశ్రీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌గా తాతాజీ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల వైసిపి కన్వీనర్‌గా మల్లంపేటకు చెందిన పోలుపర్తి తాతాజీని నియమించినట్లు ప్రత్తిపాడు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు మంగళవారం తెలిపారు. వాలంటీర్ ఆత్మీయ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన తాతాజీని సత్కరించి అభినందించారు. పార్టీ అభివృద్ధి కష్టపడి పని చేయాలని సూచించారు. తాతాజీని జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, డిసిసిబి డైరెక్టర్ మధు, వాసిరెడ్డి భాస్కర్ బాబు తదితరులు అభినందించారు.

దస్తావేజులు పోయినవి

తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, డోర్ నెం. 2-11-25సి-1, అన్నపూర్ణ నగర్, ఆంధ్రాబ్యాంకు ఎదురుగా నివసించుచున్న **బోనం బాలా త్రిపురసుందరి,** W/o. ఎం.వెంకటేష్ తెలియజేయునది...

నాకు తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరెలింగంపల్లి మండలం, శేరెలింగంపల్లి GHMC నందలి రాయదుర్గ్ పన్మక్త గ్రామం నందు నంది హిల్స్ **R.S. No. 5/3** లో **Plot No. 257/B, 688.88 sq.yds site** కలదు. సదరు ఆస్తికి సంబంధించిన **డాక్యుమెంట్స్ మరియు లింక్ డాక్యుమెంట్స్ ఒరిజినల్స్** 1) **D.No. 13315/2021, Dt. 8-3-21, 2) 19-5-2005** తేదీ గల **Sale Deed. 3) Dt. 2-5-16 Sale Deed No. 3125/2016, 4) GPA డాక్యుమెంట్ నెం. 26/2016, Dt. 5-01-2016, 5) GPA డాక్యుమెంట్ నెం. 27/2016, Dt. 5-01-2016,** మరియు సదరు ఆస్తికి సంబంధించిన **EC** మొత్తం డాక్యుమెంట్లను ది. **07-2-2024**న వెంట పెట్టుకొని హైదరాబాద్ నుండి మాకు కావలసినవారు తూ॥గో॥జిల్లా కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణంకు చెందిన పత్తివాడ రామారావు వద్దకు వెళ్ళి సదరు ఆస్తి అమ్మదలచి సదరు ఒరిజినల్ దస్తావేజులు వార్కి చూపించి వారు జిరాక్స్ అడుగగా కొవ్వూరు పట్టణంలో గల జూనియర్ కాలేజ్ వద్ద నున్న జిరాక్స్ షాపునకు వెళ్ళగా మార్గమధ్యలో మొత్తం డాక్యుమెంట్స్ పడిపోయినవి. దయచేసి దొరికినవారు క్రింద తెలియజేసిన అడ్రస్సుకు సమాచారం యివ్వగలరు అని కోరుచున్నాము.

శ్రీమతి బోనం బాలా త్రిపురసుందరి
W/o. ఎం.వెంకటేష్
డోర్ నెం. 2-11-25సి-1,
ఆంధ్రాబ్యాంకు ఎదురుగా, అన్నపూర్ణ నగర్
ఉప్పల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం. 7-170 కాపురస్తురాలు కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న అను నా యొక్క **పాస్‌పోర్టు నెం. బి1783825** ది. 01-02-2024న నా యొక్క స్వగ్రామంలో అనగా సమిశ్రగూడెంలో ఇల్లు మారుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న
సెల్: 8500077552

In the Court of the Civil Judge (Junior Division) at Bhimadole, Eluru District
O.S. 50/2019

Between:
Yalamarthi Sameera, rep. by her GPA Holder, Yalamarthi Sudharani ***...Plaintiff***
Vs
Yalamarthi Rammohana Rao Chowdary & Others ***...Defendants***

To:
కాకర్ల సీతాలక్ష్మి, (D4), W/o. అజయ్ గోష్, R/o. D.No. 4-21, K.Bapaiah, పసలపూడి, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావాను వాది అయిన యలమర్తి సమీర గారు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంధంలో 4వ ప్రతివాది అయిన కాకర్ల సీతాలక్ష్మి, W/o. అజయ్ గోష్, R/o. పసలపూడి, ఉండ్రాజవరం అను వారికి నోటీసు నిమిత్తం ది. 26-2-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున 4వ ప్రతివాది పై కోర్టు వారి ఎదుట **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్సుపార్టీ చేసి దావా తీర్మానము చేయబడును.

డి.సత్యనారాయణ
ఎస్.గోపాలకృష్ణ
భీమడోలు
ది.10-2-2024 వాది తరపు న్యాయవాదులు

In the Court of the Hon'ble Senior Civil Judge, Pithapuram
I.P. 8/2021

Between:
A.V.V.Satyanarayana ***...Petitioner***
AND
P.Ramachandra Rao & Others ***...Respondents***

R-10: Valluri Mahalakshmi, W/o. Veera Venkata Satyanarayana, Dwarakamai Apartments, 4th Floor, Ganjamvari Street, D.No. 25-6-12, Kakinada.
...R10 (10th Respondent)

పేపర్ పబ్లికేషన్

పై నంబరు దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక ఎవేడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 19-02-2024వ సం॥ తేదీని ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారు ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం తెలియచేయడమైనది.

పిట్టల రాజేంద్రప్రసాదరావు
పిఠాపురం, సెల్: 9440771414

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT ANAKAPALLE

I.A. 79/2023 in O.S. No 71/2023
Between:
Jonnarapu Rajeswari and others . . . Plaintiffs
And:
Sivakota Ashirvadam . . . Defendant

NOTICE

To:
Sivakota Ashirvadam,
S/o Peda Appa Rao, D.No 9-171,
Kothapeta Village Gollapudi,
East Godavari District.

Please take notice that the above suit, which is filed against you for grant of permanent injunction, stands posted to **29-02-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 29-02-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Commission)

KANDREGULA
LEELA HARI PRASAD,
Advocate, Gajuwaka,
Visakhapatnam-26,
Visakhapatnam, Cell: 81432 72790
Dt: 13-02-2024

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 28/2023
O.S. No. 175/2018

Between:
గద్దె అనంతలక్ష్మి ***...DHR***
AND
కూసు భవాని ***...JDR***

To:
కూసు భవాని, W/o. లేటు త్రిమూర్తులు, వయస్సు 50, గృహిణి, డో.నెం. 3-103, హైస్కూల్ దగ్గర, కేసవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ***...JDR***

పై నెంబర్ E.P. లో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **దివి. 12-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ తెలియజేసుకోవలెను. ఆరోజున మీరు కోర్టుకి హాజరు కాని పక్షంలో పై కేసులో మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 131/2023
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు **-పిటిషనర్/వాది**
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్ **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
-1, 2 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **దివి. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు **-వాది**
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్ **-ప్రతివాదులు**

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
-1, 2 ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **దివి. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

బహిరంగ వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
ఫైనల్ డిక్రీ నెం. 09/2011
ఒ.యస్. నెం. 780/2002

పిటీషనర్స్:
1. వందనపు చంద్రావతి మరియు ఇతరులు
మరియు
రెస్పాండెంట్స్:
1. బొమ్మ సత్యనారాయణ మరియు ఇతరులు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఆదేశాల ప్రకారం పైన తెలిపిన దావా నెంబరులోని డిక్రీ అమలుపరుచు క్రమములో శ్రీ కోర్టు వారి ఆదేశాలపై నియమించబడిన అడ్వకేట్ కమిషనరు వారు జారీ చేస్తున్న బహిరంగ వేలం ప్రకటన.

పైన తెలియపరచిన దావా డిక్రీలో షెడ్యూలు ఆస్తి దొండపూడి గ్రామపంచాయతీ, రాజంపాలెం గ్రామములోని 46 సెంట్ల 7 గజముల ఖాళీ స్థలములో టేకు చెట్లు, ఒక వేప చెట్టు మరియు పాతబడిన రైస్‌మిల్లు నందు గల పాత యినుము మిషనరీ మరియు చెక్కలు షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం జరుపుట వలన వచ్చే ఆదాయమును కోర్టు వారికి జమ చేయవలసినందున సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందుట వలన **ది. 02-3-2024వ తారీకు ఉదయం 10.00 గం॥లకు** రాజంపాలెం గ్రామంలో షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును అని తెలియజేయడమైనది.

వేలం వేయు రకములు: 1. టేకు చెట్లు, 2. వేప చెట్టు, పాత యినుము మిషనరీ మరియు చెక్కలు

మెరుపో గోపి
కొవ్వూరు అడ్వకేట్ / కమిషనర్
14-2-2024 సెల్: 9989279610